## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM


సంపుటి: 03 సంచిక : 105 సోమవారం, జూలై 22, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




## మూసీ సుందరీకరణకు 1.5 లక్షల కోట్లా?

- 80 వేల కోట్లతోనే కాళేశ్వరం సాకారం
- ప్రాజెక్టుపై అంత మమకారం ఎందుకో?
- మూడింతలు పెరిగిన ప్రాజెక్టు అంచనాలు కాంగ్రెస్ ప్రభుత్వ ధన దాహానికి సాక్ష్యాలు
- తెరవెనుక బాగోతం ప్రజలు గమనిస్తున్నరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2లో



2లో

## బై బైడెన్!

- అమెరికా అధ్యక్ష ఎన్నిక నుంచి జోబైడెన్ ఔట్
- డెమోక్రాట్ల ఒత్తిడికి తలొగ్గిన ప్రెసిడెంట్
- దేశ ప్రయోజనాల కోసమే తప్పుకొంటున్నా
- అధ్యక్షుడిగా పూర్తికాలం కొనసాగుతా
- కమలా హారిసకు మద్దతిస్తా: బైడెన్

## ఉగ్రవాదుల కట్టడికి యువరక్తం!

- ఐబీని బలోపేతం చేయాలన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
- యువ అధికారులను ఎంపిక చేసుకోవాలని మ్యాక్‌కు సూచన
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ టూల్స్‌కు ప్రాధాన్యం
- 'మ్యాక్' సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్న ఏజెన్సీలు
- ఇతర మెట్రోలతోపాటు హైదరాబాద్‌కు కలిసిరానున్న ఈ నిర్ణయాలు



హైదరాబాద్: ఉగ్రవాదులపై నిఘా పెట్టడంలో ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) పాత్ర అత్యంత కీలకం. దేశంలోని అనేక నగరాలతోపాటు హైదరాబాద్‌లోనూ ముష్కర మూకల కుట్రలను తిప్పికొట్టడంలో ఐబీ తన మార్కు చూపించింది. ప్రస్తుతం నెలకొన్న పరిణామాలు, 'ఆన్‌లైన్ ఉగ్రవాదం' నేపథ్యంలో ఈ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని కేంద్రం నిర్ణయించింది. తాజాగా ఢిల్లీలో జరిగిన మల్టీ ఏజెన్సీ కమిటీ (మ్యాక్) సమావేశంలో దీనికి సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర పరిధిలో ఉన్న వివిధ ఏజెన్సీల అధినేతలు ఈ ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఐబీ వంటి నిఘా విభాగాల్లో అనుభవానికి ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. కొన్ని ఆపరేషన్లు సక్సెస్ కావడం అనేది అందులో పనిచేసిన వారి అనుభవం మీదే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న అనుభవజ్ఞులకు తోడు సాంకేతిక సవాళ్లను ఎదుర్కోవడానికి యువ అధికారులను ఎంపిక చేయాలని నిర్ణయించారు.

### టెర్రర్ రిక్రూట్‌మెంట్‌లో పంథా మారింది

పుష్కరకాలంగా ఉగ్రవాదుల పంథా పూర్తిగా మారింది. ఒకప్పుడు దేశంలో విధ్వంసాలు సృష్టించడానికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకోవడానికి పాకిస్తాన్ నుంచి ఏజెంట్లు వచ్చేవారు. 1998లో హైదరాబాద్ పాతబస్తీలో పట్టుబడిన మహ్మద్ సలీం జునైద్ ఆ కోవకు చెందినవాడే. ఇలా అనేకమంది ఏజెంట్లు పట్టుబడ్డారు. యువతను ఆకర్షించి, సరిహద్దులు దాటించి, శిక్షణ ఇచ్చి, తిప్పి పంపడంతో పాటు పేలుడు పదార్థాలు సైతం సరిహద్దు ఆవలి నుంచే పంపడంలో ఈ ఏజెంట్లు కీలకంగా

(మిగతా 2వ పేజీలో)



## ఘనంగా లష్కర్ బోనాలు

- మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- తొలి బోనం సమర్పించిన మంత్రి పొన్నం
- అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

హైదరాబాద్ : ఆషాఢ బోనాల ఉత్సవాల సందర్భంగా సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. నెత్తిన బోనమెత్తి వచ్చిన ఆడబిడ్డలు, అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో లష్కర్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజామునుంచే మహాకాళి అమ్మవారి ఆలయానికి భక్తులు బారులు తీరారు. లష్కర్‌లోని అమ్మవారి ఆలయాల వద్ద బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ అనువంశిక ధర్మకర్తల కుటుంబానికి చెందిన సురిటి రామేశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. పొన్నం ప్రభాకర్ కుటుం బ సభ్యులు అమ్మవారికి బంగారు బోనం, రాష్ట్ర ప్రభు త్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 8.45 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకుని బోనం సమర్పించారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుటుంబ సభ్యులు అమ్మవారికి

(మిగతా 2వ పేజీలో)



## ఏపీ గవర్నర్‌ను కలిసిన జగన్


- విజయవాడలో రాజ్ భవన్ కు విచ్చేసిన మాజీ సీఎం గవర్నర్ అబ్దుల్ నజీర్ తో భేటీ
- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆందోళన
- చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి

మాజీ సీఎం జగన్ నేడు విజయవాడలోని రాజ్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిశారు. ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన మొదలైనప్పటి నుంచి, గత 45 రోజులుగా రాష్ట్రంలో హత్యలు, దాడులు జరుగుతున్నాయని జగన్ గవర్నర్ కు ఫిర్యాదు చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల వినుకొండలో జరిగిన రషీద్ అనే యువకుడి హత్య ఘటన, పుంగనూరులో ఎంపీ మిథున్ రెడ్డిపై రాళ్ల దాడి,

(మిగతా 2వ పేజీలో)

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు టీడీపీ శాసనసభా పక్ష సమావేశం

- నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు
- టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేయనున్న చంద్రబాబు
- నేడు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పసుపు దుస్తులు వేసుకురావాలన్న టీడీఎల్పీ



ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, సీఎం చంద్రబాబు అధ్యక్షతన రేపు టీడీపీ శాసనసభా పక్ష సమావేశం జరగనుంది. అసెంబ్లీ భవనంలో టీడీఎల్పీ భేటీ మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం కానుంది. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చంద్రబాబు టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు రేపు (జులై 22) ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు అసెంబ్లీ భవనంలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. కాగా, అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు సీఎం చంద్రబాబు సహా టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరూ వెంకటపాలెం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించనున్నారు. అందరూ పసుపు రంగు దుస్తులు, సైకిల్ గుర్తు కండువాలతో రావాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు టీడీఎల్పీ స్పష్టం చేసింది. అటు, అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు హాజరవుతారా, లేదా అనేదానిపై స్పష్టత లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయంటూ ఈ నెల 24న ఢిల్లీలో జగన్ ఆధ్వర్యంలో ధర్నా చేసేందుకు వైసీపీ సమాయత్తమవుతోంది.



## ఢిల్లీలో తెలంగాణ పరువు తీయకు

- కాళేశ్వరంపై ఉత్తమ్‌కి అవగాహన లేదు
- పునరుద్ధరణపైనా పొంతనలేని మాటలు
- విద్యుత్తు ఖర్చులపైనా స్పష్టత లేదు
- కేంద్ర సంస్థల మాదిరిగా ఎన్‌డీఎస్‌ఏ
- మేడిగడ్డ కుంగుబాటు దురదృష్టకరం
- దానిని పునరుద్ధరిస్తే కాంగ్రెస్‌కే పేరు
- ఉత్తమ్ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్, జూలై21 : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొంచెం సోయితెచ్చుకుని మాట్లాడాలని, ప్రాజెక్టులపై ఢిల్లీలో మాట్లాడి తెలంగాణ పరువు తీయవద్దని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హితవు పలికారు. రాజకీయ విమర్శలు కట్టిపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును పునర్ వినియోగంలోకి తీసుకురావడంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. కరెంటు ఖర్చులపై మంత్రి వ్యాఖ్యలు ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సమావేశం ముగిసిన

(మిగతా 2వ పేజీలో)

# ఉగ్రవాదుల కట్టడికి యువరక్తం!

వ్యూహరించేవారు. అయితే దశాబ్దకాలంగా ఉగ్రమూకలు అప్‌డేట్ అయ్యాయి. యువతను ఆకర్షించి రిక్రూట్ చేసుకోవడం, వారిని ప్రేరేపించడం, శిక్షణ ఇవ్వడం, స్థానికంగా పేలుడు పదార్థాలు సమీకరించుకునే మార్గాలు సూచించడం... ఇవన్నీ ఆన్‌లైన్‌లోనే సాగుతున్నాయి. ప్రధానంగా ఐసిస్ ప్రాబల్యం పెరిగిన తర్వాత ఈ ధోరణి మరింత పెరిగింది. దీనికోసం ముష్కరమూకలు వివిధ రకాలైన సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్‌తో పాటు డార్క్ వెబ్ వాడుతున్నాయి. హైదరాబాద్‌లో పట్టుబడిన అనేక మంది ఉగ్రవాదులు ఇదే అంశాన్ని స్పష్టం చేశారు.

**సాంకేతిక పరిజ్ఞానంతోనే వారికి చెక్ చెప్పేలా...**

హైటెక్ ఉగ్రవాదులకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడం ద్వారానే చెక్ చెప్పవచ్చని కేంద్రం నిర్ణయించింది. ఇదే అంశాన్ని శుక్రవారంనాటి మ్యాక్ సమావేశంలో అమిత్‌షా స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తోపాటు మిషన్ లెర్నింగ్ టూల్స్ వినియోగించడం ద్వారా ఉగ్రవాదులు, వారి కార్యకలాపాలపై పటిష్ట నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. దీనికోసం ఆ విభాగంలో ప్రస్తుతం ఉన్న అధికారులకు తోడు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టున్న యువకులను ఎంపిక చేసుకొని బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఘనంగా లష్కర్ బోనాలు

పూజలు చేశారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని కిషన్‌రెడ్డి అన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని కోరుకున్నానని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి పూజలు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే అమ్మవారికి ఘనంగా బోనం సమర్పిస్తానని మొక్కుకున్నానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు.

# ఏపీ గవర్నర్‌ను కలిసిన జగన్

ఇతర సంఘటలను జగన్ గవర్నర్ కు వివరించారు. అంతేకాదు, ఆయా ఘటనలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను కూడా గవర్నర్ కు అందించారు. రాష్ట్రంలో దెబ్బతిన్న లా అండ్ ఆర్డర్ ను పునరుద్ధరించేందుకు గవర్నర్ చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఐటీ ఉద్యోగులకు 14 గంటల షాక్!

## బిల్లుకు కర్ణాటక కాంగ్రెస్ సర్కారు ఓకే!

## కంపెనీల ప్రతిపాదనకు అంగీకారం

## నేడు క్యాబినెట్ ఆమోదం.. తర్వాత అసెంబ్లీలో

## ఉద్యోగుల సంఘం ఫైర్.. కార్మిక మంత్రితో భేటీ

## మరోసారి చర్చిస్తామని మంత్రి వెల్లడి

## ఐటీలో వారానికి 70 గంటలు పనిచేయాలని

## గతంలో 'ఇన్ఫోసిస్' నారాయణమూర్తి సూచన

బెంగళూరు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక ప్రైవేటు ఐటీ కంపెనీలు, పరిశ్రమల్లో స్థానికులకు 50 శాతం నుంచి వంద శాతం ఉద్యోగాలివ్వాలంటూ బిల్లు తెచ్చిన సిద్దరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. మరో వివాదాస్పద నిర్ణయం తీసుకుంది. ఐటీ ఉద్యోగులకు పనిగంటలను 14 గంటలకు పెంచేందుకు సిద్ధమైంది. దేశంలో అత్యధిక ఐటీ సంస్థలు, వాటి అనుబంధ కంపెనీలు బెంగళూరు, మైసూరు నగరాల్లోనే ఉన్న సంగతి తెలిసిందే. 14 పనిగంటల ప్రతిపాదనలను ఐటీ కంపెనీలు ఇటీవలే ప్రభుత్వానికి పంపాయి. సిద్ధూ సర్కారు మరో ఆలోచన లేకుండానే వాటి అమలుకు సిద్ధమైంది. పని సమయాన్ని 14 గంటలకు పెంచుతూ.. కర్ణాటక షాప్స్, కమర్షియల్ ఎస్టాబ్లిషమెంట్ బిల్లు-2024 (సవరణ)ను తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. సోమవారం కేబినెట్ భేటీలో చర్చించి.. ప్రస్తుత శాసనసభ సమావేశాల్లోనే బిల్లును ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. ఐటీ, ఐటీఈఎస్, బీపీవోలో పనిచేసే ఉద్యోగుల పని గంటలను 12 నుంచి 14 గంటలకు పెంచాలని కార్మికశాఖ నిర్ణయించింది. ప్రస్తుతం పది గంటల వర్కింగ్ అవర్స్, రెండు గంటలు ఓవర్ టైం.. మొత్తం 12 గంటలు పనిచేస్తున్నారు. దీనిని 12 గంటల వర్కింగ్ అవర్స్, రెండు గంటల ఓవర్‌టైంకు సవరించాలని బిల్లులో ప్రతిపాదించారు. ఈ పని గంటలు వరుసగా మూడు నెలల్లో 125 గంటలకు మించరాదని పేర్కొన్నారు. ఆ రెండు గంటల ఓవర్‌టైంకు జీతమివ్వరు. ఈ నిర్ణయంపై కర్ణాటక ఐటీ/ఐటీఈఎస్ ఎంప్లాయీస్ యూనియన్ (కేఐటీయూ) మండిపడింది. ఈ సవరణ బిల్లు చట్టమైతే మూడు షిఫ్టుల స్థానంలో రెండు షిఫ్టుల విధానం వస్తుందని.. ఐటీ రంగంలో పనిచేసే 20 లక్షల మంది ఉద్యోగుల్లో మూడో వంతు మందిని తీసేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసింది. ఉద్యోగులపై పనిఒత్తిడి పెరుగుతుందని, రెండు గంటలు అదనంగా పనిచేస్తే వారు పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారని తెలిపింది. దీనిపై కార్మిక మంత్రి సంతోషలాడ్, ఐటీబీటీ శాఖ అధికారులతో ఉద్యోగుల సంఘం కార్యదర్శి సుహాస్ అడిగ, అధ్యక్షుడు సూరజ్ నిడియం భేటీ అయ్యారు. కార్మికుడి వ్యక్తిగత జీవితాన్ని హరించేలా, ప్రాథమిక హక్కులను కాలరాసేలా నిబంధనలు తెస్తున్నారని మండిపడ్డారు. మంత్రి లాడ్ స్పందిస్తూ.. నిర్ణయం తీసుకునేముందు మరోసారి చర్చిస్తామని తెలిపారు. ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కొన్ని నెలల కిందట.. వారానికి 70 గంటలు పనిచేస్తే దేశ ఆర్థిక ప్రగతి వేగవంతం అవుతుందని, పలు దేశాల్లో ఇదే అమలు అవుతోందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

**సర్వేలు ఏం చెబుతున్నాయి..?**

సుదీర్ఘకాలంపాటు పనిచేసే ఐటీ ఉద్యోగుల్లో 45% మంది మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఒత్తిళ్లకు లోనవుతున్నారని కర్ణాటక చాంబర్ ఆఫ్ కామర్స్-ఇండస్ట్రీసతోపాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా పలు సంస్థలు చేసిన సర్వేలు తేల్చాయి. 55% మంది శారీరక సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందనీ వెల్లడైంది. వీరిలో 35% మంది బ్రెయిన్ స్ట్రోక్, 17% మంది గుండెజబ్బుల బారిన పడతారని కూడా వెల్లడించాయి.

# ఢిల్లీలో తెలంగాణ పరువు తీయకు



అనంతరం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అవాకులు చెవాకులు మాట్లాడి మంత్రి తన అవగాహన రాహిత్యాన్ని మరోమారు బయటపెట్టుకున్నారని విమర్శించారు. మంత్రి వ్యాఖ్యలకు ఘాటుగా బదులిస్తూ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకవైపు మేడిగడ్డ పునాదిని బలపరిచేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అంటూనే, మరోవైపు మేడిగడ్డ వద్ద మట్టి పరీక్షలు సాధ్యపడలేదని పొంతనలేని మాటలు చెప్తున్నారని ధ్వజమెత్తారు. వరదలు రాకముందే, జూలై మొదటి వారం లోపే పలు సాంకేతిక పరీక్షలు నిర్వహించాలని మే 5న ఇచ్చిన నివేదికలోనే ఎన్‌డీఎస్‌ఏ స్పష్టంగా తెలియజేసిందని గుర్తుచేశారు. జూన్ రెండో వారంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు సీడబ్ల్యూపీఆర్‌ఎస్, సీఎస్‌ఎంఆర్‌ఎస్‌లతో సాంకేతిక పరీక్షలు చేయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే పరీక్షలకు ఉపక్రమించే సమయానికి వరదలు రావడంతో టెస్ట్‌లు ఆపివేసినట్టు మంత్రి పేరొంటున్నారని, ఆ వైఫల్యానికి ప్రధానంగా ఎన్డీఎస్‌ఏ, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

**ఎన్‌డీఎస్‌ఏ నిర్లక్ష్యం**

బరాజ్ కుంగుబాటుకు గురికాగానే ఎన్‌డీఎస్‌ఏ 2023 అక్టోబర్ చివరలో హడావుడిగా ఎలాంటి పరిశీలనలు జరపకుండానే, భూభౌతిక పరీక్షల ఫలితాలు లేకుండానే, తెలంగాణ ఇంజినీర్లతో చర్చకుండానే అనేక లోపాలున్నాయని ఊహాతీత నివేదిక ఇచ్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. రెండుసార్లు పర్యటించిన ఎన్‌డీఎస్‌ఏ బరాజ్ పునరుద్ధరణకు ఏవైనా సూచనలు చేస్తుందని ఇంజినీర్లు ఆశించినా నిరాశే ఎదురైందని అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ ఏర్పాటు అయిందే డ్యాంలు, బరాజ్‌ల సంరక్షణ కోసమని, ఆ సంస్థ మాత్రం అన్ని కేంద్ర సంస్థల మాదిరిగానే కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రయోజనాలను కాపాడే దిశగా పని చేస్తున్నదని, ప్రాథమిక నివేదిక ఆ తర్వాత ఆ సంస్థ నిర్లక్ష్య వైఖరే అందుకు నిదర్శమని ఆరోపించారు. గత ప్రభుత్వంపైనా, తెలంగాణ ఇంజినీర్లపైనా బురద జల్లే ప్రయత్నమే తప్ప బరాజ్ పునరుద్ధరణకు నిర్మాణాత్మక సూచనలు చేయడంలో ఎన్‌డీఎస్‌ఏ విఫలమైందని ధ్వజమెత్తారు.

**4 నెలల కాలం వృథా**

గోదావరికి వరదలు రాకముందే బరాజ్‌కు సరైన రక్షణ చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ఎన్‌డీఎస్‌ఏ నివేదిక కోసం ఎదురుచూస్తూ 4 నెలల విలువైన కాలాన్ని వృర్థం చేసిందని, ఇప్పుడేమో వరదల కారణంగా పరీక్షలు ఆపివేశామని చెప్పడం ప్రభుత్వం బాధ్యతా రాహిత్యం కాదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ వరదల్లో బరాజ్‌కు ఏదైనా ప్రమాదం వాటిల్లితే ఆ బాధ్యత ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. వానాకాలం ముగిసేనాటికైనా ఎన్‌డీఎస్‌ఏ నుంచి శాశ్వత రక్షణ చర్యలకు సంబంధించిన నివేదికను తెప్పించుకోవడంపై ప్రభుత్వం శ్రద్ధ వహించాలని సూచించారు.


**మంత్రి అవగాహన రాహిత్యం**

గ్రావిటీ ద్వారా నీటిని తరలించేలా ప్రణాళికలు తయారుచేస్తున్నామని ఉత్తమ్ ప్రకటించడం ఆయన అవగాహన రాహిత్యాన్ని సూచిస్తున్నదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. తుమ్మిడిహట్టి వద్ద బరాజ్ కట్టినా లిఫ్ట్ లేకుండా ఎల్లంపల్లికి గ్రావిటీ ద్వారా నీళ్లు రాబోవనే విషయం మంత్రికి తెలిసి ఉండకపోవచ్చని, ప్రాజెక్టు ఇంజనీర్లను అడిగితే అక్కడ కూడా 40 మీటర్ల లిఫ్ట్ అవసరమని చెప్తారని చురకలంటించారు. తుమ్మిడిహట్టి వద్ద బరాజ్ నిర్మాణం చేయగలిగే పరిస్థితి ఉంటే, రీ ఇంజినీరింగ్ చేసే అవసరమే లేకుండా పోయేదని గుర్తుచేశారు. అకడ పరిషరించలేని సమస్యలున్న కారణంగానే తమ ప్రభుత్వ హయాంలోనూ 148 మీటర్ల వద్ద ఒప్పందం ఉన్నప్పటికీ బరాజ్‌ను నిర్మించలేకపోయామని, దానికి ప్రత్యామ్నాయంగా వార్ధా నదిపై బరాజ్‌ను ప్రతిపాదించామని వివరించారు. తుమ్మిడిహట్టి వద్ద బరాజ్ నిర్మించి తద్వారా ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరివ్వాలని, మిగతా జిల్లాల అవసరాలకు కాళేశ్వరం ప్రాజెక్టును రూపకల్పన చేశామని, అయితే అనేక సాంకేతిక, పర్యావరణ సమస్యల కారణంగా తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ సాధ్యం కాని నేపథ్యంలో వార్ధా నదిపై తుమ్మిడిహట్టికి సుమారు 2 కిలోమీటర్ల ఎగువన వీర్దండి గ్రామం వద్ద బరాజ్ నిర్మాణాన్ని ప్రతిపాదించామని తెలిపారు. ప్రభుత్వానికి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు అందించాలన్న చిత్తశుద్ధి ఉంటే వార్ధా ప్రాజెక్టును వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

**కాళేశ్వరంపై ఉత్తమ్ తప్పుడు లెక్కలు**

తమ ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి కాళేశ్వరం ప్రాజెక్టు మీద పెట్టిన వ్యయం సుమారు రూ. 94 వేల కోట్లు మాత్రమేనని, కాంగ్రెస్ ప్రభుత్వమే అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రకటించిందని, మరి లక్ష కోట్ల ప్రజాధనం అని ఉత్తమ్ ఆరోపించడంలో నైతికత ఎక్కడ ఉన్నదని మండిపడ్డారు. మేడిగడ్డ నుంచి 162.36టీఎంసీలను ఎత్తిపోశామని, చెరువులు, చెక్‌డ్యాంలు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టుల కింద 17 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించామని, కాళేశ్వరం ప్రాజెక్టు కింద 98 వేల కొత్త ఆయకట్టుకు సాగు నీరందించామని హరీశ్‌రావు గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయి అన్ని పంపులు పనిచేస్తే ఏడాదికి కరెంట్ చార్జీలే రూ. 10 వేల కోట్లు అవుతాయని, వడ్డీకి రూ. 15 వేల కోట్లు, విద్యుత్తు చార్జీలకు రూ. 10 వేల కోట్లు ఖర్చు కానుందని ఉత్తమ్ అవగాహన రాహిత్యంతో ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎత్తిపోతల పథకాలకు కరెంటు ఖర్చు తప్పనిసరని పేర్కొన్నారు. ఎత్తిపోతలు నిర్మించకపోతే తెలంగాణ కరువు ప్రాంతంగా, వలసల ప్రాంతంగా, రైతుల ఆత్మ హత్యలకు నిలయంగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# బై బైడెన్!



వాషింగ్టన్, జూలై 21: అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ వెనక్కి తగ్గారు. అధ్యక్ష ఎన్నికల బరి నుంచి తప్పుకొన్నారు. "నేను అధ్యక్ష ఎన్నికల నుంచి తప్పుకోవాలంటే.. ఆ దేవుడే దిగి రావాలి. లేదంటే.. నేను అనారోగ్యం బారిన పడడమో.. రైలు ఢీకొని చనిపోవడమో జరగాలి" అంటూ.. శనివారం వరకు భీష్మించుకున్న బైడెన్.. ఆదివారం ఒక్కసారిగా మనసు మార్చుకున్నారు. దేశ ప్రయోజనాల కోసం తాను పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించారు. "డెమొక్రాట్ సీనియర్ల ఒత్తిడిని గౌరవిస్తున్నా" అని వ్యాఖ్యానించారు. ఈ వారాంతంలో జాతినుద్దేశించి ప్రసంగించనున్నట్లు వెల్లడించారు. నిజానికి రిపబ్లికన్ల తరఫున బరిలో ఉన్న డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నానికి ముందే.. ఆయన విజయావకాశాలు 60% దాకా ఉండగా.. కాల్పుల ఘటన తర్వాత ఒక్కసారిగా 78శాతానికి పెరిగిపోయాయి. అప్పటి నుంచి డెమొక్రాట్లు బైడెన్ ఉంటే ఓటమి తప్పదని ప్రకటనలు చేస్తూ వచ్చారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ట్రంప్‌ను ఎదుర్కోవడం బైడెన్ వల్ల కాదంటూ.. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ఇతర సీనియర్లు వ్యాఖ్యానించారు. ఇలా డెమొక్రాట్ల నుంచి తీవ్ర ఒత్తిడి వస్తున్నా.. 'తగ్గేదే లే' అన్న బైడెన్ అనూహ్యంగా ఆదివారం తన నిర్ణయాన్ని ప్రకటించారు. గురువారం రాత్రి తనకు కొవిడ్-19 సోకిందని ప్రకటించిన బైడెన్.. ప్రస్తుతం తన ఇంట్లో స్వీయ-క్వారంటైన్‌లో ఉన్నారు. తన తాజా నిర్ణయంపై ఓ లిఖితపూర్వక ప్రకటన చేశారు. "ప్రియమైన అమెరికన్లకు.. అమెరికా అధ్యక్షుడిగా సేవ చేయడం నా జీవితంలో గొప్ప గౌరవం. గడిచిన మూడున్నరేళ్లలో మనం చాలా అభివృద్ధిని సాధించాం. ఈరోజు అమెరికా ప్రపంచంలోనే శక్తిమంతమైన ఆర్థిక శక్తిగా ఉంది. దేశ పునర్నిర్మాణంలో మనం ఎంతో కృషి చేశాం. డ్రగ్స్‌ను నిరోధించాం. తుపాకీ సంస్కృతికి చెక్ పెట్టేలా చట్టాన్ని తీసుకువచ్చాం. మొట్టమొదటిసారిగా ఆఫ్రికా మూలాలున్న అమెరికా మహిళను సుప్రీంకోర్టులో నియమించాం. కొవిడ్ సమయంలో ఆత్మనిర్భరంతో ముందుకు వెళ్లాం. ఆర్థిక ఒడిదుడుకులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. అన్నింటికంటే ముఖ్యంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకున్నాం. పార్టీ నిర్ణయం మేరకు.. దేశ ప్రయోజనాల కోసం ఇప్పుడు అధ్యక్ష ఎన్నికల బరి నుంచి తప్పుకొంటున్నా" అని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. అదే సమయంలో డెమొక్రాట్లను ఉద్దేశించి ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. "నా ప్రియతమ డెమొక్రాట్లకు.. నేను నా నామినేషన్‌ను ఆమోదించకుండా.. పరిపాలనపైన దృష్టి పెట్టాలనుకుంటున్నాను. 2020లో నేను అధ్యక్షుడినైన వెంటనే మొదటగా చేసింది.. కమలా హారిసను ఉపాధ్యక్షురాలిగా నియమించడం. ఈ మూడున్నరేళ్ల పాలనలో ఆమె నాకు ఎంతగానో సహకరించారు. నా వారసురాలిగా ఆమెను ఆమోదిస్తున్నాను. ఆమెకు నేను పూర్తిస్థాయిలో మద్దస్తాను. ప్రియతమ డెమొక్రాట్లారా.. ఇదే తరుణం. మనం కలిసికట్టుగా ట్రంప్‌ను ఓడిద్దాం" అని ఆ ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

**పాతిక రోజుల క్రితం..**

పాతిక రోజుల క్రితం.. అంటే జూన్ 27 వరకు కూడా బైడెన్ గట్టి పోటీదారు అని అంతా అనుకున్నారు. అయితే.. జూన్ 27న ట్రంప్‌తో జరిగిన డిబేట్‌లో బైడెన్ తీవ్రంగా తడబడ్డారు. ఆ డిబేట్ నుంచే బైడెన్ కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ప్రపంచమంతా ఆసక్తిగా గమనించిన ఆ చర్చలో.. ఒకరిపై మరొకరు తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకున్నా.. ట్రంప్‌దే పైచేయిగా తేలింది. ఆ తర్వాత బైడెన్ పలు సభల్లోనూ తడబడుతూ.. తప్పులు మాట్లాడారు. దీంతో.. ఆయన నరాలకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారని, మానసికంగా స్థిరంగా లేరని సొంత పార్టీ నేతలే విమర్శించారు. ట్రంప్‌ను ఉపాధ్యక్షుడని ఓ సమావేశంలో పేర్కొన్నారు. మరో సందర్భంలో 'బ్యాలెట్ ఫైట్' బదులుగా 'బాటిల్(యుద్ధం) ఫైట్' అంటూ తడబడ్డారు. ఈ దశలో ఆయన అధ్యక్ష రేసులో ఉంటే ఓటమి ఖాయమని డెమొక్రాట్లు ఒక అంచనాకు వచ్చేశారు. అప్పటి నుంచి తప్పుకోవాలంటూ బైడెన్‌పై ఒత్తిడి పెంచారు. ఒబామాతోపాటు.. డెమొక్రాట్ సెనెట్ మెజారిటీ లీడర్ చక్‌షుమెర్, డెమొక్రటిక్ హౌస్ లీడర్ హకీమ్ జాఫ్రీస్ స్వరం పెంచారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 30 మంది కాంగ్రెస్ సభ్యులు కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో బైడెన్ తలొగ్గక తప్పలేదని స్పష్టమవుతోంది.

# మూసీ సుందరీకరణకు 1.5 లక్షల కోట్లా?

## 80 వేల కోట్లతోనే కాళేశ్వరం సాకారం.. ప్రాజెక్టుపై అంత మమకారం ఎందుకో?

## మూడింతలు పెరిగిన ప్రాజెక్టు అంచనాలు .. కాంగ్రెస్ ప్రభుత్వ ధన దాహానికి సాక్ష్యాలు

## తెరవెనుక బాగోతం ప్రజలు గమనిస్తున్నరు.. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూలై 21 : మూసీ ప్రాజెక్టు సుందరీకరణకు రూ. 1.5 లక్షల కోట్లా? అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పుట్టినగడ్డను విస్మరించి మూసీ సుందరీకరణపై దృష్టిపెట్టడం వెనుకున్న మతలబు ఏమిటని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. మూసీని అందంగా ముస్తాబు చేసేందుకు రూ. 50 వేల కోట్లు అని ఒకసారి, రూ. 70 వేల కోట్లు అని ఇంకోసారి చెప్పారని, ఇప్పుడేమో రూ. 1.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని సీఎం చెప్తుండడంలో ఆంత ర్యం ఏమిటని నిలదీశారు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు 80 వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా కాంగ్రెస్ గగ్గోలు పెట్టిందని, మరి సుందరీకరణకే రూ. 1.5 లక్ష ల కోట్లా? అని నిప్పులు చెరిగారు. 'ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో మురిసే రైతులెందరు? నిల్వ ఉంచే టీఎంసీలెన్ని? సాగులోకి వచ్చే ఎకరాలెన్ని? పెరిగే పంటల దిగుబడి ఎంత? తీర్చే పారిశ్రామిక అవసరాలెంత? కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్ని?' అని ప్రశ్నల వర్షం కురిపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మకువ? అని ప్రశ్నించారు. చివరి దశలో ఉన్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పక్కనపెట్టి, మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగం అని మండిపడ్డారు. లండన్‌లోని థేమ్స్ నదిలాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏమిటని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణకు మూడింతలు పెంచిన అంచనాలే కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యమని కేటీఆర్ ఉదహరించారు. మూసీ ప్రాజెక్టును చేపట్టాల్సిందే, సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో మాటల దశలోనే ఉన్న ప్రాజెక్టులో మూటలు పంచుకునే పని షురూ చేస్తే సహించబోమని తేల్చిచెప్పారు. తట్టెడు మన్ను తీయకముందే కోట్లు తన్నుకుపోయే కుట్రకు తెరతీస్తే సహించేది లేదని హెచ్చరించారు. మూసీ రివర్ ఫ్రంట్ పేరిట బ్యాక్ డోర్‌లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నదని, కుంభకోణాల కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెడుతుందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం దాదాపు రూ. 3,866 కోట్లతో వందశాతం సీవరేజ్ ట్రీట్‌మెంట్ పూర్తిచేసిందని గుర్తుచేశారు. మూసీనది పునర్నిర్మాణం, సుందరీకరణ అభివృద్ధి ప్రణాళికను రూపొందించామని, అందుకు రూ. రూ.16,634 కోట్ల అంచనాలు రూపొందించామని (పశ్చిమవైపు (మంచిరేవుల) ఓఆర్ఆర్ నుంచి తూర్పు వైపు (ప్రతాపసింగారం) ఓఆర్ఆర్ వరకు ఎక్స్‌ప్రెస్ వేతో సహా), అయితే ఆ మొత్తాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ 10 రెట్లు పెంచాలని ఎలా నిర్ణయించుకున్నదని కేటీఆర్ ప్రశ్నించారు.



# ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం మాట వరకే.

## అసలు గ్రామాలకు ఆర్డినరీ బస్సులు ఒకటో రెండో హైవే మార్గంలో.

## మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఎలా సాధ్యం.

జనసముద్రం న్యూస్.హుస్నాబాద్ జులై 21: హనుమకొండ నుండి హుజురాబాద్ వరకు, మరియు హుజురాబాద్ నుండి హనుమకొండ వరకు నేషనల్ హైవే ఎన్ హెచ్ 563 పెద్ద హైవే అయిన కూడా నిమిషానికో ఎక్స్ ప్రెస్ ఉన్నా ఆర్టీసీ నుండి ఆర్డినరీ బస్సు లేకపోవడం గమనార్హం.రోడ్డు నెంబరు ఎన్ హెచ్ 563 హుజురాబాద్ టు హనుమకొండ వరకు ఆర్డినరీ బస్సు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వెళ్తుందో అసలు ఉన్నాయో లేవో కూడా తెలియలేని పరిస్థితిలో గ్రామాల్లోని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. హైవే అయి ఉండి కూడా గ్రామాల నుండి పట్టణాలకు ప్రజలు ఏదైనా అవసరాలకు బస్సు ఎక్కుదాం అంటే కనీసం ఆర్డినరీ బస్సు కంట కనబడుటలేదు.అని జనాలు వాపోతున్నారు..ఇది ఇప్పటి సమస్య కాదని గత చాలా సంవత్సరాల నుండి ఎన్ హెచ్ 563 రోడ్డు మార్గంలో ఆర్డినరీ బస్సులు చాలావరకు లేవని ఒకటో, రెండో ఉన్న అవి ఎప్పుడు వస్తాయో ఎప్పుడు పోతాయో, తెలియదు సామాన్యులకు ఈ వర్షాకాలంలో ఎక్కడికైనా వెళ్లాలంటే ప్రైవేట్ వాహనాలు ఎక్కలేక ఆర్టీసీ ఆర్డినరీ బస్సులు లేక ఇబ్బంది పడుతున్నారు .రోజువారీగా ఉద్యోగం చేసుకునేవారు, కూలీలకు వెళ్లేవారు, చదువుకునేవారు ,ఏదైనా పరీక్ష రాయాలి అంటే అత్యవసరమైన సమయాలలో ఏలాంటి ఆర్డినరీ బస్సులు లేకపోవడం ఎప్పుడో ఒకటి ఉన్నా కూడా అది ఏ టైంలో వస్తుందో ఏ టైంలో పోతుందో తెలియని పరిస్థితిలో ఉండడం జరుగుతుంది.కాబట్టి మా పరిస్థితులను అర్థం చేసుకొని మాకు ఆర్టీసీ నుండి ఆర్డినరీ బస్సులు హుజురాబాద్ నుండి హనుమకొండ వరకు మరియు హనుమకొండ నుండి హుజురాబాద్ వరకు వచ్చు ఆర్డినరీ బస్సుల యొక్క టైమింగ్స్ ని గ్రామాల బస్టాండ్ల లో రాసి ఉంచగలరు మాకు ఏలాంటి ఎమర్జెన్సీ ఉన్న,చదువుకోసము కాలేజీకి పట్టణాలకు వెళ్లాలన్నా రైతులు కావలసిన పంట పురుగు మందులు తెచ్చుకోవాలన్న ఎలాంటి అత్యవసర పరిస్థితిలైనా రవాణా అనేది చాలా ప్రాముఖ్యమైనది అది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలి,రవాణా సరిగ్గా లేనందున చాలా ఇబ్బందులు పడుతున్నాము హుజురాబాద్ డిపో మేనేజర్ మా సమస్య దృష్ట్యా మాకు ఆర్టీసీ నుండి,ఆర్డినరి బస్సులు నడుపగలరు ఎన్ హెచ్ 563రోడ్డు పక్కన ఉన్న గ్రామాలకు కూడా



మహిళలకు గవర్నమెంట్ ఇచ్చిన ఉచిత టికెట్ ప్రయాణం అందేలాగా ఉండాలని అందుకు కనీసం టైమింగ్ ప్రకారం ఆర్డినరీ బస్సులు నడపాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరుచున్నాము ఎన్ హెచ్ 563 రోడ్డు మార్గంలో నిమిషానికో ఎక్స్ప్రెస్ ఉన్న గ్రామీణ ప్రజలు ఎక్కలేని పరిస్థితి ఉన్నది వారు ఆపలేని పరిస్థితిఉంది. ఇది వర్షాకాలం కారణంగా పిల్లలు పెద్దలు ఎవరికైనా జ్వరం కానీ అనారోగ్య సమస్యలు గానీ ఉన్నట్టయితే మేము పట్టణాల్లోని హాస్పిటల్ కి వెళ్లడానికి గ్రామాలకు ఆర్టీసీ ఆర్డినరీ బస్సులు అందుబాటులో లేకపోవడం వలన ప్రైవేటు వాహనాల కు డబ్బులు చెల్లించలేక ఆర్థిక సమస్యలతో అనారోగ్యమే మహాభాగ్యమని బ్రతికే పరిస్థితి ఏర్పడుతున్నాయి.ఇందులో ఎక్కువ సమస్యలు ఎదుర్కొంటున్న వారు దళితులు,నిరుపేదలు,రైతులు, విద్యార్థిని విద్యార్థులు,మహిళలు అధికంగా ఉన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మాకు ఆర్టీసీ నుండి ఆర్డినరీ బస్సులు అందుబాటులో ఉండే విధంగా చూడాలి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచితంగా మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకము ఎన్ హెచ్ 563 రోడ్డు పక్కన గ్రామాల ప్రజలకు కూడా అందుబాటులో ఉండే విధంగా చూడాలి.గ్రామాలలో బస్సు షెల్టర్ కూడా సరైనవి లేవు ఎండకు ఎండి వానకు తడవలసిందే.పల్లెటూర్లను కూడా గుర్తించండి అని వల్ల బాధని వెలిబుచ్చారు మహిళలు.

# బోయిన్‌పల్లిలో భార్య,కూతురు ను చంపి:భర్త ఆత్మహత్య?

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:21)సికింద్రాబాద్ బోయినపల్లి లో ఈరోజు తెల్లవారు జామున దారుణ ఘటన చోటు చేసుకుంది. కట్టుకున్న భార్య, 11 నెలల కన్న కూతుర్ని ఓ వ్యక్తి దారు ణంగా హత్య చేశాడు. అనంతరం తాను కూడా ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ బోయిన్ పల్లి లో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గణేష్, స్వప్న దంపతులు. వీరి ముగ్గురు కుమార్తెలు సంతానం.. గణేష్ డ్రైవర్‌గా పని చేస్తుండగా. .కుటుం బం తో సహా.. న్యూ బోయిన్ పల్లి పెద్దతోకట్టలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. అయితే గత కొద్దిరోజులుగా భార్య భర్తల మధ్య గొడవ లు జరుగుతున్నట్లు సమాచారం. శనివారం రాత్రి కూడా దంపతుల మధ్య గొడవలు జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున గణేష్ తన భార్య స్వప్న, చిన్న కుమార్తె నక్షత్రలను గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం 100కు కాల్ చేసి జరిగిన విషయం చెప్పాడు. తాను కూడా చనిపోతు న్నట్లు పోలీసులకు వెల్లడించారు. అప్రమత్తమైన పోలీసులు గణేష్ ఇంటికి వెళ్లి చూసే సరికి భార్య, కుమార్తె విగతజీవులుగా పడి ఉన్నా రు. గణేష్ అల్వాల్‌లోని ఓ రైల్వే ట్రాక్‌పై పడుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.హత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తు న్నారు. గత కొంత కాలంగా భార్యపై గణేష్ అనుమానం పెంచుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆమెను హత్య చేసి ఉండవ చ్చుననే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కాగా, తల్లిదండ్రులను కోల్పోయి ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారారు. వీరి దీనస్థితిని చూసిన స్థానికులు కంట తడి పెట్టుకుంటున్నారు. క్షణికావేశంలో హత్యలు చేసి ఇద్దరు పిల్లలను అనా థలను చేశారని స్థానికులు గణేష్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే హత్యలకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఎన్నికల ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంజిల్లా అధ్యక్షులు బొర్రాజు లింగన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 21 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీనియర్ ఉద్యమ కారుడు ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొర్రాజు లింగన్న అధ్యక్షతన “మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారుల ఫోరం” ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 23న జరగబోయే అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తీర్మానించాలని మహబూబాద్ జిల్లా తరఫున డిమాండ్ చేస్తున్నాం1. ఎన్నికల ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం2. ప్రతి ఉద్యమకారునికి పెన్షన్, మిగతా సౌకర్యాలు కల్పించాలని కోరారు. 3.అదేవిధంగా ఉద్యమకారుల ను గుర్తించుటకు ప్రత్యేక కమిటీని వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 4 అలాగే తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును కూడా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల వల్లనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పడినా కానీ ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇస్తే ఆ పార్టీ చరిత్ర లో నిలిచిపోతుంది అని ఉద్యమకారుల డిమాండ్స్ నెరవేర్చకపోతే తెలంగాణ ఉద్యమ చరిత్రలో... చరిత్ర హీనులుగా నిలిచిపోతారు అనిఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బొర్రాజు లింగన్న అన్నారు.



## కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ దంపతులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 21ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు శ్రీ డాక్టర్ రాంచందర్ నాయక్-డాక్టర్ ప్రమీల దంపతులు ఈరోజు గురుపౌర్ణమి పండుగ పురస్కరించుకుని విజయవాడలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకున్నారు.శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో శ్రీ డాక్టర్ రాంచందర్ నాయక్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ దంపతులు ఆకాం క్షించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ దంపతులతో పాటు దేవస్థానం పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లోని హాస్టళ్ల నూతన భవన నిర్మాణనికై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడాలి



ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ హుజూరాబాద్ నియోజకవర్గంలో శిధిలావస్థలో ఉన్న బిసి బాలుర మరియు బాలికల హాస్టల్స్ నూతన భవనాలు నిర్మించాలని, అలాగే నూతన గ్రంథా లయం ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏఐఎస్ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం హుజూరాబాద్ లో ఆయన మాట్లా డుతూ.. హుజురాబాద్ బిసి హాస్టల్, బాలికల హస్టల్స్ శిథిలావస్థలో ఉన్నాయని ఇప్పుడు హస్టల్స్ అద్దె భవ నాల్లో నడస్తున్నాయని విద్యార్థులు అద్దె భవనాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హాస్టల్స్ కి నూతన భవనాలు, నూతన గ్రంథాలయం నిర్మాణ విషయాన్ని పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దృష్టి పెట్టాలని అన్నారు. 23న జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలు అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టల్స్ కి నూతన భవనాలు నిర్మించేలా మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎమ్మెల్యే సొంత గ్రామమైన వీణవంక మండల సంబంధించిన ఎంజెపి గురుకుల పాఠశాల హుజూరాబాద్ లో అద్దె భవనం లో కొనసాగుతుందని వీణవంకా లో నూతన భవన నిర్మాణానికి కృషిచేయాలన్నారు. బీసీ హాస్టల్ అద్దె భవనం మెయిన్ రోడ్డు పక్కన నా ఉండడం వల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అందువల్ల విద్యా ర్థులు చదువుకు దూరం అయ్యే అవకాశం ఉంద న్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం హస్టల్ మెస్ చార్జీలు పెంచాలని, స్కాలర్షిప్ ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కేశ బోయిన రాము యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



## వరద బాధితులకు నిత్య అవసర సరుకులు పంపిణీ చేసిన చందా రాజేష్

జనసముద్రం న్యూస్. అశ్వరావుపేట మండలం గుమ్మడవల్లి గ్రామంలో వరద ప్రభావంతో ఇళ్ళల్లో వరద నీరు చేరి తీవ్ర ఇబ్బందు లు పడుతున్న గ్రామస్తులకు మేడిశెట్టి వారి పాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చందా రాజేష్. ఆధ్వర్యంలో గుమ్మడపల్లి గ్రామంలో బాధిత కుటుంబాలకు బియ్యం నిత్య అవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మధు. అశోక్. శ్రీనివాస్. మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే రాజయ్య కారు ఢీకొని మహిళ మృతి

జనసముద్రం న్యూస్,వరంగల్ జిల్లా జులై 21:స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య మరో వివాదంలో చిక్కు కున్నారు. తాటికొండ రాజయ్య కారు ఢీకొని శనివారం రాత్రి ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. వరంగల్ జిల్లా కాజీపేట మండలం మడికొండ వద్ద ఈ ఘటన చోటుచేసుకుం ది. కలకోట్ల స్వప్న (40) అనే మహిళ రోడ్డు దాటుతుండ గా వేగంగా దూసుకువచ్చిన రాజయ్య కారు ఢీకొట్టడంతో స్వప్నకు తీవ్రగాయాలు అయ్యాయి.దాంతో ఆమె అక్కడిక్కడే మృతిచెందింది. ప్రమాదం అనంతరం రాజయ్య కారులో నుంచి కిందికి దిగి రక్తపు మడుగులో పడి ఉన్న మృతురాలిని చూసి వెళ్లిపోయినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. కాజీపేటలోని బాపూజీ నగర్‌లో తన కారును వదిలేసి మాజీ ఎమ్మెల్యే రాజయ్య వెళ్లిపోయినట్టు సమాచారం. కారు ఢీకొట్టిన సమయంలో నడిపింది ఎవరు అనేది స్పష్టత రాలేదు. స్థానికుల సమాచారం మేరకు.. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

## మొదటి నుండి దేశంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### బిజెపి బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదు

### - పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్



చొప్పదండి జులై 21(జన సముద్రం న్యూస్):పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్ధం తిరుపతి ఆదివారం రోజున పత్రికా ముఖంగా మాట్లాడుతూ... అప్పుడు కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి అధ్యక్షతన రైతులకు రుణమాఫీ చేస్తున్న ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదే కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ, రైతు పక్షపాతి గల పార్టీ, ఇది రాష్ట్రంలోని రైతులందరూ గమనించాలని విజ్ఞప్తి. గత దొరల పాలనలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రుణ మాఫీ ఇగ చేస్తాం ఆగజేస్తామని 10సంవత్సరాలలో.. కొందరికి మాత్రమే చేసి మిత్తికి కూడా సరిపోకుండా చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వంది. దేశంలో బిజెపి పార్టీ 8రాష్ట్రాలలో ప్రభుత్వంలో ఉంది ఏ ఒక్క రాష్ట్రంలో గాని రైతు రుణమాఫీ చేయలేదు. కాంగ్రెస్ పార్టీ రైతులకు చేసిన రుణమాఫీ ఓర్వలేక కేటీఆర్ బిజెపి పార్టీ నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారు అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుపతి గౌడ్ ప్రతిపక్ష మాటలను ఖండిస్తూ హెద్దేవ చేశారు.

## వర్షాలకు స్విమ్మింగ్ ఫుల్ లాగా మారిన హుజురాబాద్ లోని 23 వ వార్డు బుడిగ జంగం కాలనీ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 21: వర్షాకాలం వచ్చిందంటే చాలు పిల్లలు స్కూల్ కు వెళ్లలేని పరిస్థితి. పాములు తేళ్లతో చాలా ఇబ్బంది ఇంట్లోకి వరద నీరు వచ్చి వంట చేసుకోలేని పరిస్థితి రోడ్లు గాని డ్రైనేజీ కాలువలు వీధి స్తంభాలు సరిగ్గా లేక నాన్న ఇబ్బందికి గురవుతున్నామని ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మా బతుకులు మారుతలేవని మమ్మల్ని ఆదుకోవాలని బుడిగ జంగం కాలనీవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి రాజు, తూర్పాటి సమ్మయ్య ,తుర్పాటి రామ చంద్రం ,పర్థం రాము పర్థం సాయి, తూర్పాటి అనిల్, మోటం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలకు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం వారి గురు పూర్ణిమ శుభాకాంక్షలు తెలిపారు.

జన సముద్రం జూలై 21 బ్యూరో చీఫ్ టి .జి%డ% ఏ. పి. శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు సమస్త సన్మంగళాని భవంతు సర్వేజనా సుఖినోభవంతు.గురు (వ్యాస )పూర్ణిమ శుభాకాంక్షల తో.మనసాంప్రదాయాలు గౌరవించి ఆచరిద్దాం. నవ మాసాలు గర్భాన్ని తన కడుపులోమోసి తీవ్రమైన పురిటి నొప్పు లను సైతం భరించి తల్లి బిడ్డ కు జన్మ ఇస్తుందో, అలాగే జగద్గురువు శ్రీ కృష్ణ భగవానుడు చెప్పినట్లుగా ఎంత కష్టమైనదైనా మన ధర్మాన్ని మాత్రమే మనం ఆచరించాలి .తాత్కాలిక సుఖాలను ఇచ్చే పర ధర్మాలను ఆచరించి నష్టపోకండి అని పరమాత్మ గీతలో బోధించడం జరిగింది .కన్నతల్లి జన్మభూమి వంటి అత్యున్నతమైనమన స్వ ధర్మాలను మాత్రమే అనుసరించి మనదేశ ప్రతిష్టను ఇనుమడింప చేద్దాం, కేవలం తాత్కాలిక సుఖాలను ఇచ్చే ఇతర ధర్మాలను విసర్జిద్దాం. సర్వేజనా సుఖినోభవంతు ఓం శాంతి శాంతి శాంతి శాంతి శాంతి ః.మా గురు దేవులు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆస్థాన పండితులు స్వర్గీయ బ్రహ్మశ్రీ చల్లా కోదండరామయ్య శర్మ గారికి నమస్సుమాంజలు తెలియజేస్తూ..మరొకసారి వ్యాస (గురు )పూర్ణిమ శుభాకాంక్షలు మీ రామా వజ్జల. రవికుమార్ శర్మ రాష్ట్ర అధ్యక్షులు, గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం . మరియు.అధ్యక్షులు భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం భద్రాచలసర్వేజనా సుఖినోభవంతుఓం శాంతి శాంతి శాంతి ః







## ఆషాడ మాస భోనాల పండుగ ఉత్సవాల సందర్భంగా

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:21)కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ హెచ్ పి రోడ్డు మైసమ్మ దేవాలయంలో శ్రీనివాసరెడ్డి ఆహ్వానం మేరకు పూజలలో పాల్గొన్న కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కు మార్ .లి అనంతరం అమ్మవారి ప్రాంగణం లో శ్రీనివాస రెడ్డి , బాల్ రెడ్డి, వినయ్ రెడ్డి బేతి రమేష్ , రమేష్ , ప్రేమ కుమార్ కి శాలువాలతో సత్కరించారు.లి ఈ పూజ కార్యక్ర మంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదిత రులు పాల్గొన్నారు.








## ముప్వ విజయ్ బాబు కి మహబూబాద్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 21 హైదరాబాదులో నిటి పారుదల అభివృద్ధి భవనంలో ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా ముప్వ విజయ్ బాబు ప్రమాణ స్వీకారం చేసినారు వారిని సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ కొత్తపేట మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్ పుల్లురి బాలరాజు,గట్టు శ్రీనివాస్, బొడా సాయిక్రిష్ణ, బొమ్మకంటి రాంబాబు, భూక్యా శీను, భూక్యా బాలకృష్ణ, కొలిపాక రవి, పసుపులేటి సతీష్, తిప్పారపు మదన్, ధారా రఘుపతి, దబ్బ రాములు, చల్ల ఉపేందర్, బత్తుల రమేష్, తదితరులు పాల్గొన్నారులు, చల్ల ఉపేందర్, బత్తుల రమేష్, తదితరులు పాల్గొన్నారు



## గురు పూర్ణిమ సందర్భంగా

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:21)

కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2 లో ఉన్న సాయిబాబా టెంపుల్ ప్రత్యేక పూజలు నిర్వహించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ మరియు గొట్టేముక్కల వెంకటేశ్వరరావు గ, మరియు డివిజన్లోని పలువురు నాయకులు పాల్గొన్నారు

# టీజేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ఐ క్యాంపు

**-కంటి పరీక్షలు నిర్వహించిన సుమంత్ ఆస్పత్రి కంటి వైద్యులు**

**-మందులు,కంటి అద్దాలు పంపిణీ చేసిన డాక్టర్లు**

**-వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపిన:టీజేయూ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా**



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా సేవలందిస్తున్న మీడియా జర్నలిస్టులకు వృత్తిపరమైన పనిలో కంటి సమస్య తలెత్తుతున్న సందర్భంగా పని ఒత్తిడిలో వైద్య పరీక్షలు చేయించుకోలేని జర్నలిస్టుల కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రముఖ కంటి వైద్యశాల సుమంత్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో జర్నలిస్టులకు ఆదివారం కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు,మందులు అందజేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా లోని వివిధ మండలాల నుండి టీజేయూ జర్నలిస్టులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీజేయూ షానూర్ బాబా మాట్లాడుతూ జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరు కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యము చేయరాదని సంబంధిత వైద్యులను సంప్రదించి తగు సూచనలను అనుసరించి వైద్యం చేయించుకుని కంటి అద్దాలను ఉపయోగించుకోవాలని సూచించారు.అదేవిధంగా పూర్తిపరమైన పనులు వృత్తిపరమైన పనులలో దుమ్ము ,ధూళి,ఎండ వాన చలి కాలా లను లెక్కచేయకుండా అనునిత్యం ప్రజల్లో తిరుగుతున్న జర్నలిస్టులకు వార్తల సేకరణలో కంప్యూటర్,మొబైల్ వాడడం నిత్యము బైక్ పై తిరగడం జరుగుతుందని దీంతో కంటి వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయని కాబట్టి కంటి విషయంలో ఎప్పుడూ అజాగ్రత్తగా ఉండొద్దు అని జర్నలిస్టులను కోరారు.జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్యం అందించిన కంటి ఆస్పత్రి డాక్టర్లకు,యజమాన్యానికి ,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య,మహిళా కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దూడల అంబిక,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,గుర్రం మల్లేష్,సుధగాని నవీన్ గౌడ్,జిల్లా కోశాధికారి సిరిల్,జిల్లా సహా కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు దేవి రెడ్డి సత్తిరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొ ప్పుల శ్రీనివాస్,గడ్డం సత్యనారాయణ,ఆత్మకూరు మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు,గుండాల మండల అధ్యక్షుడు సూరారపు నరేష్,ఆలేరు మండల అధ్యక్షుడు చింతకింది వెంకటేశ్వర్లు,మోటకొండూరు మండల అధ్యక్షుడు గట్టికొప్పుల శ్రీనివాస్,రాజపేట మండల అద్యక్షులు భూపతి శ్రీనివాస్,టీ జే యూ జర్నలిస్ట్ సభ్యులు మోహన్ సునీల్ దశరథ సోమనర్సయ్య,సతీష్,శ్రీకాంత్,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళితవాడలను పట్టించుకోని గ్రామ కార్యదర్శి

**ఎలా ఉంటాడో తెలియని స్పెషల్ ఆఫీసర్.**

**వర్షం కారణంగా దయనీయ పరిస్థితిలో కోతులనడుమ దళితవాడ.**





జన సముద్రం న్యూస్,హుస్నాబాద్ జులై 21:హనుమకొండ జిల్లా,ఎల్కతుర్తి మండలం, కోతులనడుమ గ్రామంలో దళిత కాలనీవాసులను పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలోని దళిత వాడకి సంబంధించిన మురికి కాలువ నీళ్లు బయటకు వెళ్లేందుకు ఏలాంటి చర్యలు చేపట్టని అధికారులు దీంతో ఇదివరకే సగం పూడ్చి ఉండే విధంగా ఉన్న మురికి కాలువల నీరు,రోడ్ల మీద నీరు ఇంటి ముందు గుమ్మాల వద్ద డైరెక్ట్ గా ఇంటిలోకి వర్షపు నీరు ప్రవేశించి చెరువులను తలపిస్తున్న విధంగా దళితుల ఇండ్లు మారాయి,ఇట్టి వర్షపు నీరు గురించి గాని ఇంటి వద్ద తరచు వాడుతున్న నీటి గురించి గానీ కనీసం ఇంకుడు గుంతలు తీసుకోవాలని దళితులకు కనీస అవగాహన కల్పించని కోతులనడుమ గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు ప్రత్యేక అధికారి.ఇంటిలోకి వర్షపు నీరు ఇంటి ముందు వర్షం నీరు చేరడం వలన డెంగ్యూ,మలేరియా లాంటి విషపూరితమైన జ్వరాలు ప్రభలే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని దళితులు భయభ్రాంతులకు గురవుతున్నారు ఇదివరకే ఇంటి పన్ను నల్ల పన్ను సరైన సమయంలో వసూలు చేస్తున్నారు కానీ పరిశుభ్రతను మాత్రం పట్టించుకోవడం పక్కన పెట్టేశారు ఎప్పుడో 15 సంవత్సరాల క్రితం వేసిన సిసి రోడ్లు మొత్తం మట్టి రోడ్లుగా మారిపోయాయని వీటికి కనీసం మరమత్తులు కూడా చేయించడం లేదు ఇరువైపులా,ప్రధాన రహదారి రోడ్లు ఉండడం వల్ల మధ్యలో దళితవాడ పూర్తిగా వర్షం నీరుతో నిండుకుండలా ఉంటుంది,మురికి కాలువలు కొత్తవి నిర్మించి వాటి నీరు నిలువ లేకుండా బయటకు పంపించే విధంగా చర్యలు చేపట్టాలి సిసి రోడ్డుకి ఇరువైపుల అపరిశుభ్రమైన చెత్త,గడ్డి,రోడ్డుపై మట్టి ఇసుక,కట్టెలు వంటివి వెంటనే తొలగించి రోడ్లు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలి.గ్రామ కార్యదర్శి కనీసము దళితవాడల వైపు రాలేదని,ఇట్టి సమస్యపై ఎన్నిసార్లు గ్రామ కార్యదర్శికి విన్నవించుకున్న కనీసం పట్టించుకోలేదని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల రాజు వాపోయారు.



## భాగ్యనగర్ కాలనీలోని శ్రీ సాయి బాబాను దర్శించుకున్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:21) గురు పూర్ణిమ సందర్భంగా కూకట్ పల్లి హైదరనగర్ డివిజన్ భాగ్యనగర్ కాలనీలోని శ్రీ షిరిడీ సాయి బాబా ఆలయం లో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నల్ల సంజీవ రెడ్డి, బాలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, సాయి బాబా , హరిప్రసాద్, రామాంజనేయ రెడ్డి, నందమూరి ప్రసాద్, రాజేష్,జీవి రెడ్డి, కృష్ణ వేణి, శ్రీదేవి, శిరీష సత్తుర్ తదితరులు పాల్గొన్నారు...



## మధిర మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్ పంపిణి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 21,

మధిర లో ఏడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు మధిర మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు రక్షణ కొరకు వర్షా నికి ఇబ్బందులు పడకుండా ఉండటానికి మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ గారి చేతుల మీదగా పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్ లు ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమం లో కమీషనర్ అహ్మద్ సఫి ఉల్లా గారు, 8వార్డ్ కౌన్సిలర్ అప్పారావు గారు, 11వ వార్డ్ కౌన్సిలర్ మాధురి, 14వ వార్డ్ కౌన్సిలర్ వంకాయపాటి నాగేశ్వరరావు, 17వ వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరావు, హెల్త్ ఇంచార్జ్ రేవతి మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్పొరేషన్ చైర్మన్ ముప్వ విజయబాబు గారిని సన్మానించిన జవ్వాజి బృందం.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 21,ఈరోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ముప్వ విజయబాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలవతో సత్కరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవ్వాజి ఆనందరావు మరియు తల్లాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దివ్యల కృష్ణయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకట రవి తదితరులు.



## పసురా గ్రూప్ అధినేత, దేవాలయ నిర్వాహుకులు శ్రీ పబ్బతి రవికుమార్ గారిని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 21.

గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం నందు ప్రతి సంవత్సరం ఘనంగా వేలాది మందికి అన్నదానం నిర్వహిస్తున్న పసురా గ్రూపు అధినేత, దేవాలయ నిర్వాహకులు శ్రీ పబ్బతి రవికుమార్ గారిని జిల్లా కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్ నేతృత్వంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు వారు భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా రవికుమార్ గారిని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగా హనుమంతరావు, సీనియర్ రిపోర్టర్ ముప్వా రామకృష్ణ, మధిర సేవాసమితి అధ్యక్షులు మరియు రిపోర్టర్ పళ్ళబోతుల ప్రసాద్, దేశభక్త యువజన సంఘం అధ్యక్షులు చేరుపల్లి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరరావు, మోదుగు బాబు తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.21, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని జంపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ ఏర్పుల మల్లేష్ యాదవ్ శనివారం అర్ధరాత్రి అనారోగ్య కారణాల వల్ల మరణించడం జరిగింది.నిరుపేదైన వారి కుటుంబానికి దేవసోత్ తిరుమల్ నాయక్ 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మూడవత్ వెంకట్ నాయక్,కన్నెబోయిన నరసింహా,మాజీ ఎంపిటిసి ముడావత్ వాణి వీరు నాయక్,ఎదునోజు శ్రీధర్,ఏర్పుల శ్రీశైలం,సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## కురిసిన జల్లుకు తడిసిన నేల విరిసిన నవ్వుతో పరుగున రైతు

ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్) జూలై 21కురిసిన వర్షాలతో రైతుల మొహంపై చిరునవ్వు ఇరగ పూసింది పలుకు పారా పట్టుకుని పనుల్లోకి పరుగు తీశారు ఇన్ని రోజులు ఎదురు చూసిన రైతన్న మొదటి పంట కోసం పరుగు పెట్టాడు ఇన్ని రోజులు చెరువులు కుంటల్లో బావుల్లో నీరు లేక బాధతో ఉన్న రైతాంగానికి కురిసిన వర్షాలతో కాస్త ఊరట లభించింది ఇన్ని రోజులు పంట వేయాల వద్ద అని ఎదురుచూసిన రైతన్నలకు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఊపిరి పోసింది మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతాంగం వాగులు కుంటలు చెరువులు కాస్త నీటితో కళకళలాడుతున్నాయి నెల 15 రోజులు వెనుకబడిన వర్షాలు తిరిగి పుంజుకోవడంతో రైతాంగం హర్షిత్తులు అయ్యారు నేల తల్లి ఒడిని చీల్చి పంట సాగు కోసం పరుగులతో పంట చేనులలోకి ప్రయాణం అయ్యారు

## రుణ మాఫీ అని రైతులను మభ్య పెడుతున్నా కాంగ్రెస్

ఎల్కతుర్తి జులై 21 జనసముద్రం న్యూస్



హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ అని చెప్పి ప్రజలను ఆకర్షించడానికి రైతులను మభ్య పెడుతున్నదే తప్ప పూర్తిగా రుణ మాఫీ చేయలేదని సీపీఐ మండల కార్యదర్శి రాములు అన్నారు.. చాలా మంది లక్ష లోపు ఋణాలు తీసుకున్న రైతుల పేర్లు లిస్టులో రాలేదని గగ్గోలు పెడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి అందరి రుణాలు మాఫీ చేస్తామని చెప్పి రైతులను ఇలా మోసం చేయడం చాలా సిగ్గు చేటని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంకి చిత్తా శుద్ధి ఉంటే రాష్టంలో ఉన్న ప్రతి రైతు యొక్క రుణాలను మాఫీ చేయాలి అని అన్నారు.అదేవిధంగా రైతు బంధు ఇప్పుడు రైతు భరోసా అని అంటూ ఇంతవరకు రైతులకు పెట్టుబడి సాయంగా 7500 ఇస్తామని అవి కూడా రైతుల ఖాతాలో జమ చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క చేతగాని తనంగా అనిపిస్తుంది. రుణాల మాఫీ అని రైతులకు కల్లబొల్లి మాటలు చెప్పి కాల యాపన చేస్తే కమ్యూనిస్ట్ పార్టీ చూస్తూ ఊరుకోబోమని ప్రజల పక్షాన నిలిచి పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని..అలాగే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు అయ్యేవరకు ఉద్యమాలు చేస్తామని కమ్యూనిస్ట్ పార్టీ ఎల్కతుర్తి మండల కార్యదర్శి రాములు గారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు...

## మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించిన గోలి నరేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.21,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కేంద్రంలోని ఇస్రాయిపల్లి కుంట గ్రామానికి చెందిన పేరబోయిన చంద్రావస్ అనారోగ్యంతో ఆదివారం రోజున ఉదయం మృతి చెందడం జరిగింది.మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి చంద్రవాస్ నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబసభ్యులను పరామర్శించటం జరిగింది. ఈకా ర్యక్ర మంలో నెల్లుట్ల చంద్రవాస్,పెరబోయిన బస్వరాజ్ తదిత రులు పాల్గొనటం జరిగింది.



## తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మువ్వా

జన సముద్రం న్యూస్. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్యాలయంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నూతన బాధ్యతలు స్వీకరిస్తున్న మువ్వ విజయ్ బాబు కి రాష్ట్ర రెవిన్యూ. గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహచార ఎమ్మెల్యేలతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అశ్వా రావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్. చిన్నశెట్టి యుగం ధర్.చామర్తి గోపి శాస్త్ర. సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పజిల్ భక్షి. మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్. చిన్నశెట్టి మధు. తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ ద్వారా సమాచారం అడిగితే తీవ్ర అణిచివేతకు గురి చేస్తున్న కలెక్టర్, డీఈఓ

### దళిత ఉపాధ్యాయుడిపై

### దళిత ఉపాధ్యాయ సంఘాల నాయకులను ఉసి గొలుపుతున్న డీఈవో.





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 జూలై సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ) ద్వారా డీఈఓ కార్యాలయం (ఆఫీసు) కు మంజూరు కాబడిన నిధులు, తీర్మానాలు, యూసీ లు, డీఈఓ కరీంనగర్ సి.హెచ్.వి.ఎస్ జనార్దన్ రావు కు సంబంధించిన విద్యార్హతలు, స్టడీ సర్టిఫికెట్లు, పుట్టిన తేదీ వివరాలు, సర్వీస్ బుక్ (సేవా పుస్తకం) తో పాటుగా డీఈఓ వినియోగించే ప్రభుత్వ వాహనం నెంబరు,పెట్రోల్ డీజిల్ బిల్లు రశీదులు, టూర్ డైరీ, ఐటీ (ఇన్ కం టాక్సీ) లు తదితర వివరాలను జిరాక్స్ కాపీలు అడిగితే కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి (మేడం) మరియు డీఈఓ కరీంనగర్ శ్రీ సి.హెచ్. వి.ఎస్. జనార్దన్ రావు తీవ్ర అణచివేతకు గురి చేస్తున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇదే ధోరణి కనబరచడం విడ్డూరంగా ఉంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మేడం సమాచారం ఇవ్వకుండా దాట వేసే ధోరణి కనబరుస్తు న్నారు. జిల్లా కలెక్టర్, డీఈవోఇద్దరిదీ ఒకే సామాజిక వర్గం కులం (బ్రాహ్మణిజం) కావడం మూలంగా డీఈఓ ను వెనుకేసుకొస్తూ కాపాడే ధోరణి కనబరుస్తున్నారు. ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడైన నన్ను (రాం. రాజయ్య) ను తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తున్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన కొన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులకు డీఈఓ జనార్ధన్ రావు ఎర (ఆహారం) వేసి, ఆశ చూపి నా మీదికి ఉసిగొలుపుతున్నారు. డీఈవో జనార్ధన్ రావు వేసే ఎర కు లొంగిన ఆ దళిత ఉపాధ్యాయ సంఘాల నాయకులలో కొందరు ఆశపడి నా మీదకు రావడం జరిగింది. తీవ్ర భయ భ్రాంతులకు గురి చేస్తూ ఉండడం మూలంగా తీవ్ర ఆందోళనకు లోనవుతున్నాను. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి మేడం, తెలంగాణ డీజీపీ జితేందర్, కరీంనగర్ జిల్లా ఇన్ చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నరసింహ రెడ్డి తదితరులు తక్షణమే స్పందించాలని కోరిన సమాచారము ఇప్పించాలని విన్నవించుకుంటున్నాను. నా మీదనే ఆర్టిఐ పెడతావా అంటూ.. డీఈఓ జనార్ధన్ రావు తీవ్ర ఆగ్రహానికి గురవుతూ ఆర్థికపరంగా, మానసికంగా నానా ఇక్కట్లకు గురి చేస్తూ.. కొన్ని దళిత ఉపాధ్యాయ సంఘాల నాయకులను అచ్చిక,బుచ్చిక, మచ్చిక చేసుకుని పైశాచిక ఆనందం పొందుతున్నారు. పెట్టిన ఆర్టిఐ దరఖాస్తు విత్ డ్రా చేసుకోవాలంటూ కొంతమంది దళిత ఉపాధ్యాయ సంఘాల నాయకులను నా మీదకి ఇప్పటికీ ఉసిగొలుపుతున్నారు. నాకు నా కుటుంబానికి ఏమి జరిగినా కరీంనగర్ జిల్లా కలెక్టర్, డీఈవో జనార్ధన్ రావు మానకొండూరు ఇన్ చార్జ్ మండలం విద్యాశాఖ అధికారి మియాపురం మధుసూదనచారీ మరియు అతని అనుచరులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న నా పై కుట్రలు చేస్తున్నారు. నా విద్యార్హతలు, సర్టిఫికెట్లు ఎవరైనా ఆర్.టి.ఐ.ద్వారా కావాలంటే కరీంనగర్ జిల్లా కలెక్టర్ టేబుల్ పై అర నిమిషంలో పెట్టడానికి వెనుకాడను. కానీ అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న డీఈఓ కరీంనగర్ జనార్దన్ రావు డీఈవో కార్యాలయం ఆఫీస్ కు వచ్చిన ఫండ్స్ నా వ్యక్తిగతం అంటూ..అవి బహిర్గతం చేయరాదు. ఇది నా సొంతం అంటూ..వెల్లడించరాదు అనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.



## బితర్లపాడ్ మరియు దిలావర్ పూర్ లో తెగిన రెంకొని వాగు బ్రిడ్జి అప్రోచ్ రోడ్డును పునరుద్ధరించి సత్వరమే రాకపోకలను ప్రారంభించాలి.

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) జూలై 21ఖానాపూర్ నియోజకవర్గ %దీ=ూ% పార్టీ ఇంచార్జ్ శ్రీ భూక్య జాన్సన్ నాయక్ గారు.ఖానాపూర్ మండలం దిలావర్ పూర్ నుంచి దాదాపు 24 గ్రామాలకు వెళ్ళే రహదారి మరియు తర్లపాడ్ మంచిర్యాల రోడ్డు వద్ద రెంకొన వాగు బ్రిడ్జి పనులు జరుగుతున్న నేపథ్యంలో రాకపోకలకు ప్రక్కన వేసిన అప్రోచ్ రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోవడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి అప్రోచ్ రోడ్డు తాత్కాలిక మరమ్మతులను వెంటనే చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గారు అధికారులను మరియు సంబంధించిన కాంట్రాక్టర్ ని కోరారు. వెంటనే ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చెపట్టలని సూచించారు. అలాగే అధిక వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మూడు రోజులుగా అదే ముసురు.

### పొంగుతున్న వాగులు, వంకలు.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 జూలై



కరీంనగర్ జిల్లావ్యాప్తంగా గత మూడు రోజులుగా ఆకాశం మబ్బున పడుతూనే ఉంది. జోరుగా వానలు కురుస్తూనే ఉన్నాయి. ఇదే పరంపర మరో వారం రోజులు కొనసాగే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇలాగే జోరుగా వానలు కురిస్తే భూగర్భ జలాశయాలు నిండుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మొత్తానికి అల్పపీడిన ధోరణి కారణంగా భారీగా కురుస్తున్న వానల నేపథ్యంలో వాగులు, వంకలు, చెరువులలో నీరు సమృద్ధిగా చేరడం మూలంగా కళకళలాడుతున్నాయి. మరోవైపు అక్కడక్కడ కొన్ని గ్రామాలలో పాత ఇళ్ళకు ప్రమాదాలు (ముప్పు) వస్తున్నట్లు సమాచారం ఉంది. అక్కడక్కడ వాగులతో రోడ్లు తెగిపోవడం మూలంగా వ్యాపారులకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలోకొన్నిచోట్ల డ్రైనేజీ కాలువలు ఉప్పొంగిపోతున్నాయి. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచి ఉంది. దీంతో రవాణా సౌకర్యాలకు కొంత ఇబ్బంది కలిగే అవకాశాలు ఉన్నట్లు వ్యాపార వర్గాలు తెలిపాయి. ప్రజలు, ఉద్యోగులు ఈ విషయంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తగు సూచనలు చేస్తూ జనంతో మమేకమవుతున్నారు.



## నీటి సమస్యను తీర్చిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్ నాయక్

దామరచర్ల మండలం.జులై 21.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో త్రాగునీటి మోటర్ కాలిపోయి కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న దామరచర్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ కిషన్ నాయక్ వెంటనే స్పందించి తన సొంత ఖర్చుతో మోటార్ రిపేర్ చేపించి కాలనీవాసులకు నీటి సమస్యలు తీర్చారు.మోటార్ రిపేర్ చేపించి నీటి సమస్యను తీర్చినందుకు గాను కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట ఈశ్వర్,కోట లచ్చయ్య,బిల్ కలెక్టర్ కోట సైదులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

### PDSU- జిల్లా అధ్యక్షులు ప్రభంజనం

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్ )జూలై 21



దస్తురాబాద్ మండలం మల్లాపూర్ పాఠశాలలను సందర్శించిన పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాస్ తీసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమ శిక్షణ కలిగి ఉండాలని సూచించారు. తోటి విద్యార్థుల తో సోదర భావాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు తమ మనసును ఎప్పుడు దృఢంగా ఉంచుకోవాలని విద్యార్థుల కు బోధించారు తమ తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలతో పిల్లల్ని చదివిస్తున్నారు కాబట్టి విద్యార్థులంతా ఇంటి పట్ల కుటుంబం పట్ల కొంతమేరకు బాధ్యత తో కూడి ఉండాలని చెప్పారు జ్ఞానం అనంతమని ఎంత నేర్చుకున్న ఇంకా మిగిలే ఉంటుందని అలాగే జ్ఞానాన్ని ఎవరు దొంగిలించలేరని కాబట్టి అందరూ విద్యావంతులై సమాజానికి ఉపయోగపడాలని సూచించారు ఈ మీటింగ్ లో జిల్లా నాయకులు యోగేష్ వినయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## భారతీయ జనతా పార్టీ

మండల కార్యవర్గ సమావేశం జూలై 21( జనసముద్రం న్యూస్ చింతపల్లి ).

చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానిలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు పాల్గొన్నారు ఈ సందర్భంగా చెనమోని రాములు మాట్లాడుతూ రాబోవు రోజుల్ల చింతపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో స్థానిక సంస్థలలో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిగా బరిలో నిలిచి ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కార్యకర్తల కృషి ఫలితమే ఈరోజు తెలంగాణలో 8 ఎంపీ స్థానాలు మనం కైవసం చేసుకోవడం జరిగింది రేపు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ అండగా ఉంటుందని వారు సూచించారు పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అత్యధిక ఓట్లు వచ్చిన బూత్ అధ్యక్షులకు సన్మానించి గౌరవించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్,కుర్మపల్లి మాజీ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, మోర్చ కార్యదర్శి ,కోశాధికారి వెన్నం శేఖర్,రాజేష్ సాగర్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య,మండల ప్రధాన కార్యదర్శులు కట్ట సైదులు,బొడ్డు మహేష్, అసెంబ్లీ కో కన్వీనర్ గొడ్డటీ మధు, వనం శేషు,మండల ఉపాధ్యక్షులు గొట్టే పర్వతాలు, గొడుగు శ్రీనివాస్ యాదవ్,కట్ట జంగయ్య,పల్లపు శ్రీనివాస్,జక్కుల రమేష్, శిరమోని రాజు, దుగ్యాల సంతోష్,కుందేళ్ళ శ్రీశైలం,ఆదినారాయణ,సాయి,లింగం,శివ తదితరులు పాల్గొన్నారు



## బెస్ట్ బ్లడ్ డోనర్ రాష్ట్రస్థాయి

## అవార్డుకు ఎంపికైన కొర్ర పిడత లింగరాజు యాదవ్

దామరచర్ల మండలం.జులై 21.(జనసముద్రం న్యూస్):


హైదరాబాద్ నగరంలోని ముషీరాబాద్ లో జరిగిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ బెస్ట్ బ్లడ్ డోనర్ అండ్ మోటివేటర్ 2024 రాష్ట్రస్థాయి అవార్డుకు దామరచర్ల మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామానికి చెందిన యువజన నాయకులు కొర్ర పిడత లింగరాజు యాదవ్ ఎంపికయ్యారు,వీరు 40 సార్లు రక్తం ఇవ్వడమే కాకుండా ఎంతో మంది యువకులను రక్తం ఇవ్వడానికి ప్రోత్సహిస్తూ సమాజంలో అతని వంతుగా ఆపదలో రక్తం లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ముందుకు వస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడుతూ సమాజంలో గుర్తింపు పొందుతూ యువతను రక్తదానం చేయాల్సిందిగా ప్రోత్సహిస్తున్నందు కుగాను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం మెమొంటో అందుకున్నారు,రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక కావడంతో గ్రామస్తులు మరియు పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## భక్తులతో కోలాహలంగా మారిన

## శ్రీ రమాసాహిత సత్యనారాయణ స్వామి దేవాలయం



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జనసముద్రం దినపత్రిక జులై 21 ఉప్పల్ నియోజకవర్గ ప్రతినిధి:-స్వస్తిశ్రీ శ్రీ క్రోధినామ సంవత్సర శుక్లపక్ష పౌర్ణమిని గురుపూర్ణిమ లేదా వ్యాసపూర్ణిమ గా జరుపుకుంటారు. వేదాలను రచించిన వ్యాసుడు జన్మించిన రోజు ఇది. జగతిని జాగృతిపరిచిన ఎందరో గురుదేవులను ఈ గురుపూర్ణిమ పర్వదినాన కొలవడం ఆనవాయితీ. ఉప్పల్ మున్సిపల్ పరిధి రామంతపూర్ లోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయం లో గురు పౌర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధలతో, అంగ రంగ వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రధాన అర్చకులు సాయినాధునికి అభిషేకాలు, మహావిశేష పూజలు నిర్వహించారు, బాబా దర్శనం కోసం భక్తులు తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో రావడం వల్ల ఆలయంలో కోలాహలం నెలకొంది. భక్తులు సాయిబాబాకు అర్చనలు, పూజలు ,కీర్తనలు, సాయినామస్మరణంతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం ఆలయ కమిటీ నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



## మూసాపేట్ హెచ్.పి రోడ్డులో గల

## శ్రీ శ్రీ మైసమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:21) అమ్మవారిని దర్శించుకున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ,ఫతేనగర్ కార్పోరేటర్ పండాల సతీష్ గౌడ్ గార్లు.....

## పల్నాడు జిల్లా జాయింట్

## కలెక్టర్ గా సూరజ్ గనోరే ధనుంజయ్ నియామకం



జనసముద్రంన్యూస్, జులై 21, పల్నాడు జిల్లా.పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ గా సూరజ్ గనోరే ధనంజయ్ ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ధనుంజయ్ రంపచోడవరం ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. త్వరలో ఈయన పల్నాడు జిల్లాలో జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు.



## సందర్శకులకు కనువిందు చేసిన ఎత్తిపోతల జలపాతం

జనసముద్రంన్యూస్, జులై 21, పల్నాడు జిల్లా, మాచర్ల.

ఎగువన గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎత్తిపోతల జలపాతం ప్రాధాన్యత సంతరించుకుంది. 70అడుగుల ఎత్తు నుండి జాలువారుతున్న జలపాత అందాలను చూసేందుకు సందర్శకులు రావటం జరిగింది. ఆదివారం సెలవు రోజు కావడంతో సందర్శకుల తాకిడి ఎక్కువగా కన్పించింది. వాటర్ ఫాల్స్ అందాలను సందర్శకులు తమ కెమెరాల్లో బంధించారు. అలాగే జలపాతం లో గల దత్తాత్రేయ, రంగనాయకుల స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

# రు వ్యాపారుల పైన మున్సిపల్ కమిషనర్ దాష్టీకాన్ని ఖండించిన సీపిఐ

జనసముద్రంన్యూస్, జులై 21, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.పట్టణంలోని బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ లో కూరగాయలు అమ్ముకుంటున్న పేదల పైన మున్సిపల్ కమిషనర్ జులుం ప్రదర్శించటాన్ని సిపిఐ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం .కాంప్లెక్స్ ఆక్రమించుకున్న పెద్దల జోలికి పోకుండా చిరు వ్యాపారులు పైన దాష్టీకాన్ని ప్రదర్శించడం హేయమైన చర్య .సొంతంగా కొట్లు కట్టుకొని వ్యాపారాలు చేసుకుంటున్నా పెద్దపెద్ద వాళ్లని ఏమనకుండా, చిన్నచిన్న వ్యాపారస్తుల పైన చర్యలు తీసుకోవడం ఏమాత్రం భావ్యం కాదు .కాంప్లెక్స్ మొత్తం ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటున్న పట్టించుకునే నాధుడే లేడు .దీక్షకు కూర్చున్న చింత శ్రీనివాసరావు కి సీపిఐ నాయకులు మద్దతు తెలిపారు.ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు న్యాయం చేయాలని కోరారు.21.7.2024 అనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో... కమిషనర్ హఠాత్తుగా షాపులు పడగొట్టారు అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ ను ఆక్రమించుకున్నటువంటి ఆక్రమణదారులు పైన చర్యలు తీసుకోవాలని, నిరుపేదలైన కూరగాయలు అమ్ముకొని జీవిస్తున్న చిన్న చిరు వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేయటం ఏ మాత్రం భావ్యం కాదని ఆయన అన్నారు. తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షాన సిపిఐ పక్షాన ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి



వైదన వెంకట్, సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, బాధితులు రామిశెట్టి శంకరు, అనిల్, చింత శ్రీనివాసరావు ,సుబ్బారావు, సాంబయ్య, శివ ,కోటేశ్వరరావు, సుబ్బయ్య అన్నమయ్య, జేవియర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గం...వేలేరుపాడు మండలం, కమ్మవారిగూడెం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 21పోలవరం నియోజకవర్గంలో వేలేరుపాడు మండలం కమ్మరిగూడెంలో .పెదవాగు ప్రాజెక్టు వలన ముంపుకు గురై వెళ్ళడానికి దార్లులేక ట్రాక్టర్లుపై ఆ గ్రామానికి వెళ్ళి పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్న వారిని పరామర్శించి వారికి శిబిరాలలో అందుతున్న వైద్యసేవలను బాధితులకు అందుతున్న నిత్యావసర వస్తువులను పరిశీలించి వారిని పరామర్శించిన ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ , చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీను ఈ సందర్భంగా బాధితులకు ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఆర్థిక సహాయంతో అందించిన నిత్యావసర వస్తువులను నాయకులు అందించిడం జరిగిందిఅనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఎవరూ భయపడవలసిన పనిలేదని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని,ప్రభుత్వ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తారని భరోసా ఇవ్వడం జరిగింది. జ్వరాలు వ్యాధులు ప్రభలగుండా చర్యలు తీసుకోవటానికి వైద్యబృదం అన్నివిధాలా అప్రమత్తంగా ఉంది అని భరోసా ఇచ్చారు..



# నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి.

### ముురుగు డ్రైన్లు వెంటనే బాగు చేయాలి.

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ 21 భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తంగెళ్లమూడి, కోమడవోలు ఆయకట్టు పరిధిలో భారీ వర్షాలకు ముంపునకు గురైన వరి పంట పొలాలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పరిశీలించారు. మురుగు డ్రైన్లలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, పూడికను పరిశీలించి, పంట నష్టం వివరాలను రైతులను, కౌలు రైతులను, దేవాలయ కౌలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ముంపు వలన వేసిన నాట్లు కుళ్ళిపోతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ భారీ వర్షాలకు పంటలు ముంపునకు గురై జిల్లాలో వేలాది ఎకరాల్లో నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట కాలువలు, మురుగు డ్రైన్లు బాగు చేసి ఆధునికరించకపోవడం వలన పంట నష్టాలకు కారణంగా ఉందని చెప్పారు.ఏలూరు నగరం చుట్టూ పంట పొలాలకు అనుకుని ఉన్న మురుగు డ్రైన్లు లో అనేక సంవత్సరాలుగా పూడిక తీయకపోవడం, ఆక్రమణలకు గురి కావడంతో మురుగు క్రిందకు వెళ్లే మార్గం లేక పంటలు ముంపునకు గురవుతున్నాయని చెప్పారు. జిల్లాలో రైతులకు ఉపయోగపడే పద్ధతుల్లో డెల్టా ఆధునీకరణ పనులు జరగాలని కోరారు. ఎకరాకు రు.12 వేల నుండి రు.15 వేలు పెట్టుబడి పెట్టి నాట్లు వేశారని అన్నారు. వేసిన పంట కుళ్ళిపోతే మరలా వరినారు దొరికే పరిస్థితి లేదన్నారు. ఇతర



ప్రాంతాల నుండి వరినారు తీసుకువచ్చి అన్నదాతలకు అందించాలని కోరారు. పంట నష్టాలు నమోదు చేసి ఎకరాకు రు.15 వేలు నష్టపరిహారం చెల్లించి కౌలు రైతులను, పేద రైతులను, దేవాలయ కౌలు రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట నష్టాలపై సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగే మీకోసం జిల్లా కలెక్టర్ దృష్టికి పంట నష్టాల సమస్యలను తీసుకువెళ్తామని, వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు గొర్రెల సాంబశివరావు, లావేటి శ్రీనివాసరావు, మొగిలి భాస్కరరావు, వినుకొండ నాగేశ్వరరావు, గేదెల రాఘవ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మిలేరు వరద దృష్ట్యా ముందస్తు చర్యగా ఏలూరు రూరల్ ,అర్బన్ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలను

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 21 అదివారం జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి ,జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ లు అధికారులతో కలిసి పరిశీలించారు. నగరంలోని తమ్మిలేరు నదీపరివాహక ప్రాంతమైన సాయినగర్, వైఎస్ఆర్ కాలనీ, ఎస్ఎంఆర్ నగర్, కొమడవోలు, తదితర ప్రాంతాల్లో పర్యటించారు.తమ్మిలేరు వరద మూలంగా సంబంధిత పరివాహక ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు,తమ్మిలేరు వెంట ఉన్న గట్టుల యొక్క పటిష్టతను గురించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను వారు ప్రత్యక్షంగా తెలుసుకొనీ అధికారులకు పలు ఆదేశాలు సూచనలను జారీచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికారులతో మాట్లాడుతు 2019 లాగా వరద వస్తే అందుకు తగిన విధంగా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు.గట్ల పటిష్టను పరిశీలించి బలహీనమైన చోట్ల అవసరమైన ఇసుక బస్తాలు,తదితర సామాగ్రి సిద్ధంగా ఉండాలన్నారు.ఎక్కడైనా గండి కొట్టవలసిన పరిస్థితి ఉంటే అందుకు అవసరమైన ప్రొక్లైనర్ ముందుగానే అందుబాటు లోకి తెచ్చుకోవాలన్నారు.వరద ప్రభావిత ప్రాంత కాలని వాసులతో ముందుగానే మాట్లాడి,వరద హెచ్చరిక లను అనుసరించి వారు సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయంపై అవగాహన కలిగించాలన్నారు.అదేవిధంగా ఆటో ద్వారా మైక్ ద్వారా కూడా సమాచారం ముందుగానే తెలియజేయాలన్నారు.గతంలో తమ్మిలేరు వరదలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని తెలిపారు. తమ్మిలేరు రిజర్వాయర్ లో నీటిసామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తమ్మిలేరు కాలువకు సంబంధించి ఏలూరులో నాలుగు పాయింట్లు వద్ద సంబంధిత అధికారులు 24 గంటలు పర్యవేక్షణలో ఉండాలని ఆదేశించారు. ప్రజలను అప్రమత్తం చేయడానికి ముందుగానే హెచ్చరికలను జారీచేయవల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఇరిగేషన్ ఇంజనీర్లు తో పాటు నగరపాలక సంస్థ ఇంజనీర్లను ఆయా 4 పాయింట్లు లో పర్యవేక్షణకు ఉంచాలన్నారు.సంబంధిత అధికారులు



పేర్లు,ఫోన్ నెంబర్ల తో సహా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. బాధితుల పునరావాసానికి మార్కెట్ యార్డ్,జూనియర్ కళాశాల ను ముందస్తుగా నిత్యావసర వస్తువుల తో అందుబాటులో ఉంచాలన్నారు.వరద ప్రభావం వున్న ,లేకపోయినా ముందస్తు ఏర్పాట్లు చేయడం లో ఏమి నష్టం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నాగిరెడ్డి గూడెం వద్ద తమ్మిలేరు వరద నీటిని విడుదల ముందు రెవెన్యూ పోలీసు అధికారులతో పాటు ప్రజలకు సమాచారం ఇవ్వాలన్నారు.అదేసమయంలో ఆటో ద్వారా మైక్ లో వరద ప్రమాద హెచ్చరికలను ఆయా ప్రాంత వాసులకు తెలిజేయాలన్నారు.తమ్మిలేరు వరదకు సంబంధించి గతంలో సంభవించిన వరదలు, నీటి ప్రవాహాన్ని నిరోధించేందుకు గండ్లు ఏ ప్రాంతంలో చేసింది తదితర వివరాలను ఆయన ఆరా తీశారు. వీరి వెంట ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజావలి, డిఎస్పీ ఈ.శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఇన్చార్జి ఎస్ఈ సి హెచ్ దేవప్రకాష్,డిఈ వై.అర్జునరావు,నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, ఏలూరు తహాశీల్దారు మురార్జి, యం హెచ్ వో డా.మాలతి తదితరులున్నారు.

## వరదప్రభావిత గ్రామాలలో పర్యటించి, స్థానికులకు

## నిత్యావసర వస్తువులు, ఆహారాన్ని అందించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

జనసముద్రం న్యూస్, జులై 21,ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గంలో వేలేరుపాడు మండలం కుమ్మరిగూడెంలో పెదవాగు ప్రాజెక్టు వలన ముంపుకు గురై వేళ్ళడానికి దార్లులేక ట్రాక్టర్లుపై ఆ గ్రామానికి చేరుకొని పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్న వారిని పరామర్శించి వారికి శిబిరాలలో అందుతున్న వైద్య సేవలను, బాధితులకు అందుతున్న నిత్యావసర వస్తువులను పరిశీలించి వారిని పరామర్శించిన ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్, ఈ కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీను, మరియు మాజీ ఎమ్మెల్యే ఘంట మురళీకృష్ణ పాల్గొన్నారు భారీ వర్షాలకు పేదవాగు ప్రాజెక్ట్ గట్టు తెగి ముంపుకు గురైన బాధితులకు మెరక ప్రాంతాలలో శాశ్వత ప్రత్తిపతికన ఇళ్ళు నిర్మిస్తామన్నారు. ముంపుకు గురైన 7 పంచాయతీలలోని 12 గ్రామాలలో ఆరోగ్య సమస్యలు రాకుండా బ్లీచింగ్ చల్లి దోమ తెరలను మరియు మందులను అదించాలని గ్రామ పంచాయతీ అధికారులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశించారు. ఢిల్లీ నుంచి ఫోన్ చేయగానే తక్షణం స్పందించి ఎటువంటి ప్రాణాపాయం జరగకుండా చర్యలు చేపట్టిన ఏలూరు జిల్లా అధికారులకు, పోలీసు యంత్రాంగాన్ని ఎంపీ పుట్ట మహేష్ కుమార్ అభినందించారు. వరదల్లో చిక్కుకున్న వారి ప్రాణాలను హెలికాప్టర్ సహాయంతో కాపాడిన విపత్తు నిర్వహణ



శాఖ వారిని ఎంపీ ప్రసంశించారు. ఈ సందర్భంగా బాధితులకు ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ గారి ఆర్థిక సహాయంతో నిత్యావసర వస్తువులను స్థానికులకు అందించిడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎవరూ భయపడవలసిన పనిలేదు ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుంది. బాధితులకు అండగా ఉంటుందని, ప్రభుత్వ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తారు. జ్వరాలు వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకుంటున్నారు, వైద్య బృందం కూడా అప్రమత్తంగా ఉంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన-బిజేపి కార్యకర్తలు శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.